మినీ కథ

# కథకాని కథ

పడాల రాములు

తలుపు తట్టిన చప్పుడైంది.

ఎవరా! అనుకుంటూ లేచివెళ్ళి తలుపు తెరిచాడు సుధాకర్. ఎదురుగా ఓ అపరిచిత స్త్రీ! ముప్ఫయ్యయిదేళ్ళుంటాయేమో, నల్లగా, సన్నగా, పొడుగ్గా వుంది. రంగు వెలిసిన చీర, చిరుగులు పడ్డ రవిక, మొహంలో దీనత్వం ఉట్టిపడుతోంది. చేతిలో చిన్నసంచీ వుంది.

సుధాకర్‌ని చూడగానే వినయంగా నమస్కరించిందామె.

ప్రతి నమస్కారం చేసి—"ఏం కావాలి?" అని అడిగాడు సుధాకర్.

ఆమె సమాధానం చెప్పలేదు. కానీ "ఆ...." అంటూ నోరు తెరిచింది, చిటికెన వ్రేలితో నాలుక చూపించింది.

సుధాకర్ కళ్ళు చికిలించి చూశాడు. ఆమె నాలుక బాగా లోపలికి కుంచించుకుపోయి వుంది. వెంటనే విషయం అర్థమైందతనికి.

"ఐతే నీకు మాటలు రావన్నమాట." అన్నాడు తాపీగా.

అవునన్నట్టు తల ఆడించిందామె.

"కాదు. పైసాకోసం మూగదానిలా నటిస్తున్నావ్. అవునా?" తీక్షణంగా చూస్తూ అన్నాడు.

ఆమె అడ్డంగా తలాడించింది. అప్పుడామె కళ్ళలో ఆవేదన, బాధ స్పష్టంగా తెలిశాయతనికి.

చేతి సంచీలోంచి ఓ కరపత్రం తీసి సుధాకర్‌కి అందించిందామె. అందులో....

మహాశయులారా!

ఈమె పేరు రంగాజమ్మ. పుట్టు మూగి. చిన్నతనంలోనే తల్లిదండ్రులు అగ్ని ప్రమాదానికి గురై పరమ పదించారు. సహృదయులైన ఓ బాబాగారు ఈమెని పెంచి పెద్దచేసినారు. కాగా ఈమె దురదృష్టవశాత్తూ బాబాగారూ ఈమధ్యనే స్వర్గస్థులయినారు. ప్రస్తుతం ఈమెకు 'నా' అన్న వారెవ్వరూ లేరు. ఆస్తిపాస్తులు ఏమీలేవు. విశేషమేమిటంటే ఈమె అజన్మ బ్రహ్మచారిణి. కన్యకాపరమేశ్వరీ దేవి భక్తురాలు. కనుక దాతలైన మీరు ఈమె ఉదర పోషణార్థం తృణమో పణమో యిచ్చి పుణ్యం సంపాదించుకోగలరనీ, ఇటువంటి దైవ భక్తులకు సహాయం చేసినచో ఆ భగవంతుడు మీకు ఇతోధికంగా సిరిసంపదలు ప్రసాదించగలడనీ మనవి చేస్తున్నాము.

ఇట్లు
సర్పంచ్ అండ్ గ్రామప్రజలు
కూచనపల్లి గ్రామము.

సుధాకర్ గుండె జాలితో నిండిపోయింది. పాపం! దురదృష్టవంతురాలు! అనుకుంటూ ఆ కరపత్రాన్ని ఆమెకిచ్చేశాడు.

దాన్ని జాగ్రత్తగా సంచీలో పెట్టుకుని ఓ నోట్ బుక్ తీసి చూపించిందామె.

అందులో విరాళాలిచ్చిన వాళ్ళ పేర్లు, ఊర్లు రాసున్నాయి.

సుధాకర్ తనపేరు రాసి, అంకె వేసాడు పుస్తకంలో.

ఆమె నిర్లిప్తంగా చూస్తోం దతనికేసి.

సుధాకర్ మౌనంగా జేబులోంచి పది రూపాయల నోటొకటి తీసిచ్చాడామెకి.

ఆమె కళ్ళు ఆనందంతో, తృప్తితో వెలిగిపోయాయి. మరోసారి సుధాకర్‌కి నమస్కరించి మెల్లగా ముందుకు సాగిపోయింది.

ఆమె కనుమరుగయ్యేదాకా అటే చూస్తూ ఉండిపోయాడు సుధాకర్.

o o o o

"మరదలా! ఇయ్యాల సంపాదనెంతే?"

"పది!" ■





# మొదలెక్కడ..?

— యర్రంశెట్టి శాయి

"ఆలయాన వెలసిన ఆ దేవుని రీతి—
మా వదినే ఈ జగతికి జీవనజ్యోతి...."

అని పాడేస్తూ వరండాలో సైకిల్ స్టాండ్ వేసి లోపలికొచ్చాడు గోపాల్రావ్.

"ఇంక చాల్లే అపునాయనా! 'టీ' రెడీగానే ఉంది! నన్నేం కాకా పట్టనక్కరలేదు...." చిరాకు నటిస్తూ అంది కౌసల్య.

"ఛఛ! కాకా కాదొదినా! ఫాక్ట్ చెబుతున్నానంతే! నువ్వు లేకపోతే...."

"ఆ భజన ఆపకపోతే 'టీ' కాన్సిల్ చేస్తాను" బెదిరింపుగా అంది కౌసల్య.

"ఓకే! ఆపేశాను!" కుర్చీలో కూలబడి నిశ్శబ్దంగా ఉండిపోయాడు గోపాల్రావ్.

కౌసల్య 'టీ' తేవడానికి వంటింటి వేపు వెళ్ళింది.

ఈలోగా శీనుగాడు హడావుడిగా బయటనుంచి లోపలికి సుడిగాలిలా దూసుకొచ్చాడు.

"బాబాయ్! ఫుట్‌బాల్ ఆటలో వెనక్కు తిరిగి బ్లాక్ చేయడం ఫౌల్ కదూ?"

"అవును!" ఒప్పుకున్నాడు గోపాల్రావ్ కేచీ ఎందుకని.

శీను మళ్ళీ అదే స్పీడుతో బయటకు దూసుకుపోయాడు.

కౌసల్య 'టీ' కప్పు తీసుకొచ్చి గోపాల్రావ్ ముందు టేబుల్ మీద ఉంచింది.

"థాంక్యూ వదినా! థాంక్యూ. థాంక్యూ థాంక్యూ! నీకు తెగ ఋణపడిపోతున్నాను. ఎలా తీర్చు కుంటానో ఏమో!...."

"ఋణం లేదు గిణం లేదుగానీ త్వరగా 'టీ' తాగు. నీతో ఓ ముఖ్యమయిన విషయం మాట్లాడాలి!"

"ఏమిటది? పేకాట విషయమేనా! ప్రమాణం వదినా! నిజంగానే మానేశాను"

"అది కాదయ్యా దేవుడా! వేరే విషయం...."

"ఏమిటది?"

"నా తలకాయ!" విసుగ్గా అందామె.

"నీ తలకేం వదినా! అది చాలా గొప్పదని మన వాళ్ళందరూ పొగుడుతారు కదా! అన్నయ్య మాత్రం 'నీది వట్టి డల్ హెడ్' అంటాడనుకో! అన్నయ్య మాటలు నేను ఎగ్రీ అవడం లేదు!"

"అయ్యో! అత్తయ్య నీకు ఇంత 'వస' ఎందుకు పోసిందో?"

"ఆరోజుల్లో అదొక్కటే విరివిగా లభించేదట! అందుకని పోసి ఉంటుంది...."

"మాటలు ఆపుతావా—నన్ను ఇక్కడినుంచి వెళ్ళమన్నావా?"

"వెరీ డిఫికల్ట్ ఛాయిస్! ఓకే! మాట్లాడ్డమే ఆపేస్తాను. ఎందుకంటే ఏదో ముఖ్యమయిన విషయం మాట్లాడాలన్నావుగా? ఎవరయినా సరే—ఏ చిక్కు సమస్య ఎదురయినా నన్నే అడుగు తూంటారు సాధారణంగా—మొన్న మా లక్ష్మణరావ్ కూడా...." కౌసల్య అతని వంక విరాగ్గా

చూసి వంటింటివేపు వెళ్ళిపోబోయింది.

"సారీ, సారీ! వద్దులే వదినా! వెళ్ళకు... వాల్యూమ్ కట్టేస్తాను...." అన్నాడు గాఢ రాగా. త్వరగా టీ తాగి "అ! ఇప్పుడు చెప్పు!" అన్నాడు తాపీగా.

అంతవరకూ ఏదో ఆలోచనలో మునిగిపోయిన కౌసల్య తేరుకుని అతనివేపు చూసింది.

"ఎలా చెప్పాలో తెలీడం లేదు...."
అంది చిరునవ్వుతో.

"ఎలాగేముందీ! మా మూలుగా నే! అన్నయ్య ఆఫీసునుంచి లేట్‌గా ఇంటికొచ్చినప్పుడు, నేను పేకాటకెళ్ళినప్పుడు ఎంతో ఇన్‌స్పిరేషన్ వచ్చి స్పీచ్ ఇస్తావ్




హాస్యకథల పోటీలో

కదా—అలాగే...."

"ఇది అలాంటి విషయం కాదే...."

"మరి ఇంకెలాంటిది?"

"నువ్వు చిన్నప్పుడు ఎవర్నయినా ప్రేమించావా?"

"....పె....పే....ప్రేమా?"

"అవును!"

"చిన్నప్పుడా?"

"అలా ప్రశ్న వేయకు ఒకటో క్లాస్ కుర్రాడిలాగా! జవాబు చెప్పముందు!"

"చిన్నప్పుడు ప్రేమేమిటి? అయ్ మీన్....ప్రేమలనేవి కాలేజీలో జరుగుతాయ్ సాధారణంగా! ఒకవేళ స్కూల్ ఫైనల్‌లో కూడా జరగవచ్చు....అంతేగాని...."


"అదికాదయ్యా! తొమ్మిదేళ్ళ వయసులో ప్రేమ పుడుతుందా—నీక్కాపోతే—పోనీ ఎవరి కయినాసరే...."

"ఇంపాజిబుల్! కానీ ఇప్పుడీ ప్రశ్న ఎందుకొచ్చింది?"

"మన శీను ఓ పిల్లని ప్రేమించాడు కాబట్టి...."

"వాట్" అదిరి పడ్డాడు గోపాలరావ్.

"మన శీనుగాడా?"



ఎన్నికయిన కథ

"అవును!"

"నాలుగోక్లాస్ చదివే—వెధవకి ప్రేమా? జోక్ చేస్తున్నావా?"

"నా ఖర్మకాలి నీతోనే జోక్ చేయాలి! జోక్ చెప్పిన ఆర్నెల్లకి నవ్వే రకం"

"వదినా! నాకు క్లియర్‌గా చెప్పు—మధ్యలో డైవర్ట్ చేయకు"

"ఇంకా క్లియర్‌గా చెప్పాలా? మన శీనుగాడు-తన క్లాస్‌లోనే ఉన్న జ్యోతి అనే పిల్లని ప్రేమించాడు. ఇద్దరూ ప్రేమ లేఖలు కూడా రాసు కుంటున్నారు..."

"ఇంపాజిబుల్...,"

"ఇంగ్లీష్ మాట్లాడకు.."

"నేను నమ్మలేను వదినా!"

"రోజులలా ఉన్నాయ్! నమ్మక చేసేదేముందీ? ఇదిగో- ఈ ఉత్తరం ఇందాక వాడి పుస్తకాల్లో దొరికింది..."

ఓ ఎక్సర్సయిజ్ నోట్‌బుక్ కాగితం అతని కందించింది కౌసల్య.

ఆత్రుతగా ఉత్తరం తీసుకుని చూశాడతను. చిన్న పిల్లల దస్తూరీ తెలుస్తూనే ఉంది.

"శీనూ, నేనూ నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాను. కానీ మన కులాలు వేరు కదా! మరి మన తల్లిదండ్రులు వప్పుకుంటారా మన ప్రేమను? రేపు ఆదివారం సినిమాకు రమ్మన్నావు. కానీ నన్ను ఒక్కదాన్నే మాఇంట్లో సినిమాకు పంపరు. ఇట్లు నీ-జ్యోతి"

నవ్వూ, ఆశ్చర్యం రెండూ కలిగినయ్ గోపాల్రావ్ కా లెటర్ చదువుతూంటే.

"వేలెడంత ఉన్నారో లేదో, ప్రేమలూ కులాల పట్టింపులూ, షికార్లూ, సినిమాలూనా .... వదినా! దేశం సర్వనాశనమయిపోతోంది. ఎంత దారుణం?"

"ఇందులో దారుణ మేముందిలే! చిన్నప్పటి నుంచే వాడికి వాళ్ళ బాబాయ్ బుద్ధు లొచ్చినాయ్.."

"ఇదిగో వదినా! అలా అనకు! కాలేజీకొచ్చే వరకూ అసలు 'సెక్స్' అంటేనే తెలిసొచ్చవలేదు నాకు!"

"అవునవును. ఏమీ తెలిందే నీ పేరూ జానకి పేరూ గోడలమీద ఎందుకెక్కాయ్?"

"అది కిట్టనివాళ్ళు చేసినపని! జానకికి నాకూ కేవలం 'హాలో—హాలో' స్నేహం! అంతే!"

"హాలో—హాలో అంటే ?"

"అంటే—అదే—కనబడితే హాలో—హాలో అనడం...."

"ఐసీ..." అనుమానంగా అందామె.

"ఇంతకూ ఈవిషయం అన్నయ్యకు చెప్పావా ?" అడిగాడు గోపాల్రావ్ సబ్జెక్ట్ మారుస్తూ.

"లేదు! చెప్పినా ఏమిలాభం ఉందికనుక! ఆ లవ్ లెటర్ కూడా ఫైల్లో పెట్టుకుని ఆఫీస్ కెళ్ళిపోతారు..."

"అయితే ఇప్పుడేమిటి చేయడం ?"

"ఏమో! నాకేంతెలుసు? సైకాలజీ స్టూడెంట్‌వికదా! సైకాలజీమీద ఆకాశంలో చుక్కలు అని కథకూడా రాశావ్..."

"ఆకాశంలో చుక్కలు కాదు—"ఆకాశంలో నక్షత్రాలు" కథ అది..

"అదేలేవయ్యా! రెంటికీ పెద్ద తేడా ఏముందిగనుక ?

"ఓకే-అయ్ విల్ సెటిల్ దిస్ ఎఫయిర్! నువ్వేం గాభరాపడకొదినా! ఇలాంటి విషయాలు సైకొలాజికల్‌గా డీల్ చేయాలి. అంటే అసలు దీని రూట్ కాజ్‌మీద మనం వర్క్ చేయాలన్నమాట. .ఓకే—నాకొదిలేసి నువ్వు నిశ్చింతగా ఉండు..."


కౌసల్య నవ్వింది.

"మరీ పెద్ద మొనగాడిలాగా ఓవరాక్షన్ చేయకు నాయనా! నేను ఈ విషయం శీనుగాడితో మాట్లాడడం డెలికేట్‌గా ఉంటుందని నీకు చెప్పాను. అంతే! వాడిని దారిలో పెట్టటం అంత కష్టమేంకాదు. ఓ బెత్తం తీసుకుంటే బుద్ధివచ్చేస్తుంది..."




# ఇన్‌క్రిమిన్ బాలలు

కేవలం పెద్దగాకాదు, ఎంతోచక్కగా పెరిగే పిల్లలు!






ఇన్‌క్రిమిన్ టానిక్ పెరిగే వయసులో ఎంతో పెద్ద...పెద్ద తేడాను తెస్తుంది. నిజానికి అసలు విషయం ఏమిటంటే ఇన్‌క్రిమిన్ టానిక్ ఇతర టానిక్‌లకన్న ఓ మెట్టు పైనుంది. ఎందుకంటే, ఆరోగ్యమైన పెరుగుదలకోసం అత్యవసరమైన విటమిన్లతోపాటు ఇన్‌క్రిమిన్‌లో లైసిన్ కూడా ఉంది గనక. ఆ లైసిన్ ఆకలిని పుట్టిస్తుంది.

పిల్లలు చక్కగా పెరగాలంటే బాగా తినాలన్న మాట ప్రతి తల్లికీ తెలుసు. ఈ ఇన్‌క్రిమిన్ అలా బాగా తినే ఆహారాన్ని మేలైన పెరుగుదలకు తోడ్పడేలా మారుస్తుంది మరి.

Lederle ఉత్పాదన

*అమెరికన్ సయానమిడ్ కంపెనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

ఇన్‌క్రిమిన్* టానిక్

తినేమంటి ఆహారాన్ని తీరైనపెరుగుదలగా మారుస్తుంది.

Sista's-INC-973/80 Tel. F

"నువ్వు సైకాలజీ చదవలేదు కాబట్టి—అలా అనిపిస్తుంది నీకు..." అనేసి వెంటనే బయటకు నడిచాడు గోపాల్రావ్.

గ్రౌండ్‌లో శీను ఇంకా ఫుట్‌బాల్ ఆడుతూనే ఉన్నాడు. ఆట ముగిసేవరకూ కూర్చుని తర్వాత శీనుని తీసుకుని పార్క్ చేరుకున్నాడు గోపాల్రావ్. వాడితో ఎంత జాగ్రత్తగా మాట్లాడాలో ముందుగానే ప్లాన్ చేసుకున్నాడు. అందరిలాగా సూటిగా ప్రవర్తించడం తన నియమానికి వ్యతిరేకం.

"మీ క్లాస్‌లో నీకెంత మంది ఫ్రెండ్స్ ఉన్నార్రా—శీనూ!" చాలా మామూలుగా అడిగినట్లు అడిగాడతను.

"చాలామంది ఉన్నారు బాబాయ్!"

"ఆడ పిల్లలు కూడా ఉన్నారా అందులో"

"ఓ! నలుగురు నాతో చాలా స్నేహంగా ఉంటారు..."

"వెరీగుడ్! బావుంది. ఆ నలుగురిలో మరి నువ్వంటే లైక్ చేసేవాళ్ళు ఎవరయినా ఉన్నారా?"

"అవును బాబాయ్! జ్యోతి, రాధ— ఇద్దరూ నేనంటే ఎంతో ఇష్టంగా ఉంటారు"

దారి కొచ్చేస్తున్నాడనిపించింది గోపాల్రావ్‌కి. సైకాలజీ ప్రకారం వెళ్ళితే ఇలాగే విజయం సాధించవచ్చు.

"ఆ ఇద్దరిలోనూ ఎవరు ఎక్కువ నీకు?"

శీను ఆలోచనలో పడ్డాడు.

"అలా అడిగితే చెప్పడం కష్టం బాబాయ్!"

"పోనీ వాళ్ళిద్దరిలోనూ ఎవరు ఎక్కువ లైక్ చేస్తారు నిన్ను?"

"అదికూడా చెప్పడం కష్టమే బాబాయ్!"

గోపాల్రావ్‌కి ఆశ్చర్యం కలిగింది కానీ అది పైకి కనిపించనీలేదు.

"ఆల్‌రైట్—నీకు ఒకే ఒక అమ్మాయితో స్నేహం చేయడానికి పర్మిషన్ ఇచ్చారనుకో! అప్పుడు ఏ అమ్మాయిని కావాలనుకుంటావ్?"

శీను మళ్ళీ ఆలోచనలో పడ్డాడు. ఇవన్నీ తను అద్భుతంగా ఆలోచించి వేస్తున్న సైకొలాజికల్ ప్రశ్నలు కాబట్టి శీనుగాడు మాటిమాటికీ ఆలోచించాల్సి వస్తోంది అనుకున్నాడు గోపాల్రావ్.

"దీనికి సమాధానం కష్టం బాబాయ్! ఇద్దరూ నాకు రెండు కళ్ళ వంటివారు! ఏ కన్ను కావాలని అడిగితే ఏం చెప్పగలం?"

గోపాల్రావ్‌కి మతి పోయినట్లయింది. ఏదో సినిమాలో డైలాగులు వింటున్నట్లుందికాని నాలుగో క్లాస్ చదివే కుర్రాడు మాట్లాడుతున్నట్లు లేదు.

"అదికాదురా! ఏదో కన్నుని ఎన్నుకోవాలిగదా—తప్పనప్పుడు!"

"అయితే జ్యోతే కావాలనుకుంటాను!"

"గుడ్! అంటే నీకూ జ్యోతికి స్నేహమే కాక అంతకంటె ఎక్కువయిన దేదో ఉందన్నమాట! అంతేనా?" తెలివిగా అడిగాననుకున్నాడు గోపాల్రావ్.

"ఏదో—ఏముంది బాబాయ్! మేమిద్దరం ప్రేమించుకుంటున్నాము.." వాడు తడీమని చెప్పేసరికి గోపాల్రావ్ ఖంగారు పడ్డాడు.

"ప్రేమా?"

"అవును!"

"ప్రేమ—అంటే—అదే— ప్రేమ—అనేది ఎంతో పవిత్రమయినది—మనం మన తల్లిదండ్రుల్నీ, సోదరుల్నీ ప్రేమిస్తాం! ఇదీ అలాగే కదూ!"

"ఛ! ఆ ప్రేమ వేరు—మేమిద్దరం పెళ్ళి చేసుకోవాలని కూడా అనుకున్నాం బాబాయ్. కానీ అనుకోకుండా ఓ చిక్కు వచ్చిపడింది...." దిగులుగా అన్నాడు వాడు.

"ఏమిటది?" ఆత్రుతతో అడిగాడు.


కాసేపు ఆలోచించి "ఇప్పుడు చెప్పలేను బాబాయ్. మనసు బాగోలేదు...."

గోపాల్రావ్‌కి శీను మాటలు, ఆ పదాలు వింటూంటే స్పృహ తప్పేనంత పనవుతోంది.

"బహుశా ఆ కులాల తేడా గురించే








దిగులుపడుతున్నాడేమో ననిపించింది. "కులాలను ఎవరు లెఖ్ఖ చేస్తున్నార్రా ఈరోజుల్లో—అదేం దిగులు పెట్టుకోకు..." అని చెప్పాలనిపించిందిగానీ, తను చేయాల్సిన పని వాడికి ధైర్యం చెప్పడం కాదనీ, వాడు ఈలేత వయసులో అలాంటి వ్యవహారాల్లో తలదూర్చడం తప్పన్న హితబోధ చేయాలనీ గుర్తుకొచ్చింది. వెంటనే గొంతు సర్దుకుని చిన్నగా దగ్గాడు.

"కానీ ఒరే శీనూ—ఇంత చిన్నవయసులో అలాంటి ఆలోచనలు చేయడం— ఎంత తప్పో నీకు తెలుసా!" అన్నాడు గంభీరంగా.

"తప్పేముంది బాబాయ్? దేవదాసు—పార్వతి చిన్నప్పటినుంచీ ప్రేమించుకోలేదూ? మరి ఆసినిమా తప్పని ఎవరయినా అన్నారా? ఎప్పుడు రిలీజయినా వంద రోజులాడుతోందది..."

గోపాల్రావ్‌కి అర్జంటుగా ఎవరయినా మంచినీళ్ళు ఆఫర్ చేస్తే బావుండుననిపించింది. కాని ఎవరూ చేయలేదు.

"అదివేరు? అది సినిమా" అన్నాడు గొంతు పెగల్చుకుని.

"నేను చాలా నవలలు కథలుకూడా చదివాను బాబాయ్! చాలా వాటిల్లో చిన్నప్పుడే ప్రేమించుకున్న పిల్లల కథలే ఉన్నాయ్..."

"ఐసీ..." అన్నాడు గోపాల్రావ్.

"అయినా ప్రేమ అనేదానికి వయసుతో సంబంధం లేదు బాబాయ్. ఇంతవయసొచ్చినా నీకీ విషయం తెలీలేదా?

గోపాల్రావ్ ఉక్కిరి బిక్కిరయ్యాడు.

"ఇది ఏ సినిమాలో చూపించారు?"

"చాలా సినిమాలున్నాయ్ బాబాయ్! ఒకటేమిటి? బావా మరదళ్ళు మీదేగా చాలా సినిమాలు వచ్చేది?"

అంతవరకూ గోపాల్రావ్‌కి ఈ ఆలోచనరాలేదు. శీను చెప్పాక ఆలోచించి చూస్తే అన్నీ చిన్నపిల్లల ప్రేమకలాపాల సినిమాలే గుర్తుకి రాసాగినయ్.

"అయితే ఈ సినిమాలు చూసి ఇలా చెడిపోతున్నారన్న మాట మీరు!"

అన్నాడు అసలు 'రూట్ కాజ్' దొరికినందుకు లోలోపల సంతోషిస్తూ.

"అది చెడిపోవడమంటే నేనొప్పుకోను. ప్రేమించడం చెడిపోవడం అయితే మరి ప్రేమ వివాహాలే మంచివన్నీ అందరూ ఎందుకంటారు? కట్నాల గొడవ తగ్గాలంటే ప్రేమ వివాహాలని. ప్రోత్సహించాలని మొన్న రేడియోలో ఎందుకు చెప్పారు?"

గోపాల్రావ్ కి మొట్టమొదటిసారిగా కొన్ని నిజాలు తెలిసినయ్. తమ జనరేషన్ నాటి తొమ్మిదేళ్ళ పిల్లలకీ, ఈ తరం—తొమ్మిదేళ్ళ పిల్లలకూ నక్కకూ నాగలోకానికీ ఉన్నంత తేడా ఉంది, వాళ్ళకు తెలిసిన విషయాలు చాలా తక్కువ. వీళ్ళకు తెలీనివి చాలా తక్కువ, వాళ్ళు చిన్న పిల్లల్లాగానే ఆలోచించడం, ప్రవర్తించడం చూస్తే, వీళ్ళు చిన్నప్పటినుంచే పెద్దాళ్ళల్లా ఆలోచించడం, ప్రవర్తించడం చేస్తున్నారు. వాళ్ళు బొగ్గులాంటి వాళ్ళయితే, వీళ్ళు నివురు కప్పిన నిప్పులాంటి వాళ్ళు.

ఇప్పుడు ఇంక తను శీను విషయంలో చెయ్యగలిగిందేమీ కనిపించడంలేదు. ఇలాంటి ముదురు కేసులను లొంగదీయడం—అదీ సైకాలజీ ప్రకారం—చాలా కష్టం.

ఇలాంటి వాళ్ళ దగ్గర సైకాలజీ పని చేయదని తెలిపోయింది. ఈనాటి సినిమాలు చూసే చిన్న పిల్లలను ఏదీ రక్షించలేదు.

"ఇంక ఇంటికెళదాం బాబాయ్! ఆకలేస్తుంది" అన్నాడు శీను లేచి నిలబడి.

ఇద్దరూ ఇంటివేపు నడవసాగారు.

ఇప్పుడు ఇంటికెళ్ళితే వదినకేం చెప్పాలో గోపాల్రావ్ కి బొత్తిగా అర్థం కాలేదు.

"నావల్ల కాలేదు వదినా" అంటే ఆమె తనని ఇన్సల్ట్ చేసి పారేస్తుంది జీవితాంతం. ఆలోచిస్తూంటే ఓ మెరుపులాంటి ఉపాయం తట్టింది.

"జ్యోతి ఇల్లెక్కడ్రా?" అడిగాడు చాలా మామూలుగా అడిగినట్లు.

"మా స్కూలు కెదురుగ్గా సందులో ఆరో ఇల్లు — పెంకుటిల్లులే వాళ్ళది! ఎందుకు?" అడిగాడు శీను అనుమానంగా.

"అహ! మరేంలేదు! ఊరికే అడుగుతున్నాను. మరి రాధ ఇల్లు?"

"జ్యోతి ఇంటి పక్కనే!"

"సరే! నువ్వింటికెళ్ళు! నేను బజారు వెళ్ళి వస్తువులు కొనుక్కొస్తాను—"

"అలాగే బాబాయ్" శీను వెళ్ళిపోయాడు.

గోపాల్రావ్ వెనక్కు తిరిగి శీను స్కూలు వేపు వడివడిగా నడవసాగాడు.

ఇటునుంచి కాకపోతే, అటునుంచి నరుక్కు రమ్మన్నారు — ఎవరో గాని. అందుకే తను జ్యోతి, రాధల ఇళ్ళకు వెళ్ళి జరిగిన సంగతంతా చెప్పి వాళ్ళ పిల్లలను జాగ్రత్తగా కనిపెట్టి ఉండమని హెచ్చరిస్తే సమస్య ఆటోమేటిక్ గా పరిష్కారం అయిపోతుంది. నిజానికి ఈ గొడవలో రాధకేమీ సంబంధం లేదుగాని—చిన్న పిల్లల సైకాలజీ ప్రకారం - పక్కవాళ్ళు ఏ పని చేస్తే వాళ్ళకూ అదే పని చేయాలనిపిస్తుంది— కేవలం రాధ మేలుకోరి ఆమె తల్లిదండ్రులను కలుసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఆ తరువాత స్కూలుకెళ్ళి నాలుగో క్లాసు టీచర్ తో మాట్లాడాలి ఈ విషయం. అన్ని వేపులనుంచీ ముట్టడించి శీనుగాడిని బయటకు లాగాలి. ఈ చెడు ఆలోచనల నుంచి జ్యోతి ఇల్లు తేలిగ్గా కనుక్కోగలిగాడతను.

జ్యోతి తండ్రిగాబోలు బయట అరుగు మీద కూర్చుని "సీతమ్మకూ చేయిస్తి చింతాకు పతకమూ రామచంద్రా— ఆ పతకమునకు పట్టె పదివేల వరహాల్రా రామచంద్రా" అని పాడుతున్నాడు.

"నమస్కారమండీ!" అన్నాడు గోపాల్రావ్ పాట మధ్యలో జొరబడి.

"ఎవరు?" కళ్ళజోడులోనుంచి దీక్షగా చూస్తూ అడిగాడతను.


"నా పేరు గోపాల్రావండీ! మీ అమ్మాయిపేరు జ్యోతే కదండీ!" అడిగాడు గోపాల్రావ్.





"అవును—అయితే ఏమిట ?"
"మా అన్నయ్య కొడుకు శీనుకూడా మీ జ్యోతి క్లాసులోనే చదువుతున్నాడండి! వీళ్ళ విషయం — చాలా ముఖ్యమయిన విషయం ఒకటి మీతో మాట్లాడదామని—" నసిగాడతను.
"శీను సంగతా!" చాలా తేలిగ్గా అన్నాడతను.
"శీను మీకు తెలుసాండీ?" అడిగాడు గోపాలరావ్ ఆశ్చర్యంగా.
"ఎందుకు తెలీదు? రోజూ మా జ్యోతిని స్కూలునుంచి ఇంటివరకూ తోడుగా దింపి వెళతాడుగా!"
"ఓహో..." అన్నాడు గోపాలరావ్ ఇంకేమనాలో తెలీక.
"ఇంతకూ ఏమిటి మాట్లాడాలన్నారు"
"అదే—వీళ్ళిద్దరూ వయసుకి మించిన పనిచేస్తున్నట్లు—ఋజువు—అయ్ మీన్—తెలిసింది!"
"ఏమిటది?" కుతూహలంగా అడిగాడతను.
"వేలెడంత లేరు—చదివేది నాలుగో క్లాస్—ఇద్దరూ ప్రేమలేఖలు రాసుకుంటున్నారు!" తిన్నగా చెప్పేశాడు గోపాలరావ్.
ముసలాయన నవ్వాడు గలగలా.
"అదా! ఇంకేమిటో అనుకుని అదిరిపోయాను గదయ్యా!"
"అంటే ఈ విషయం మీకు తెలుసా?"
"ఎప్పుడో తెలుసు!"
"తెలిసీకూడా ఊరుకున్నారా?"
"ఊరుకోక ఏంచేయమంటావయ్యా!"
"అదేంటండీ! తొమ్మిదేళ్ళ వయసులో పిల్లలు ఇలాంటి పనులు చేస్తోంటే ఊరుకుంటారా ఎవరయినా?"
"నేను చెప్పానులేవయ్యా ఇద్దరికీనూ! పదేళ్ళూరాందే అలా చేయడం తప్పనీ!"
"అంటే — పదేళ్ళకు ప్రేమించుకోవచ్చా?"
"శుభ్రంగా! మా పెద్దమ్మాయ్ అంతేగా! పదేళ్ళకే ప్రేమించి, మేము ఇలాగే కేకలేస్తే ఆ కుర్రాడితోపాటు లేచిపోయింది. తరువాత ఇద్దరనీ తీసుకొచ్చి పెళ్ళి చేశాను. ఇప్పుడు దానికి పదమూడో ఏడు వచ్చింది. సుఖంగానే ఉన్నార్లే! అంచేత వీళ్ళకూ కూడా పదేళ్ళు వచ్చాకే పెళ్ళి చేద్దాం!"
గోపాలరావ్ ఉక్కిరిబిక్కిరయాడు.
పెళ్ళా! పదేళ్ళకా? అసలు పెళ్ళి చేస్తామని ఎవరన్నారు? మీకేం మతి పోలేదు కదా!"
"చూడు నాయనా! ఈ గొడవలన్నీ నాకు తెలీదు. అమ్మాయిని పిలుస్తాను. దాంతోనే మాట్లాడు. నేనేనాడో ఇలాంటి విషయాలన్నీ పట్టించుకోవడం మానేశాను" అంటూ అక్కడినుంచి లేచి "జ్యోతీ-ఇలా రామ్మా" అని అరుస్తూ లోపలికి వెళ్ళాడు. గోపాలరావ్ తెల్లబోయి తేరుకునేంతలోగానే జ్యోతి ఓ గౌను - పిలక జడతో వచ్చి ఎదురుగ్గా నిలబడింది.
"నమస్తే!" అంది జ్యోతి గోపాలరావ్‌కి నమస్కరిస్తూ.
"నమస్తే-నమస్తే--నమస్తే" అన్నాడు గోపాలరావ్ తడబడుతూ.
"నాతో ఏదో మాట్లాడాలన్నారట!" వినయంగా అడిగిందాపిల్ల.
గోపాలరావ్ ఏం మాట్లాడాలా అని టకటక ఆలోచించాడు గానీ ఏమీ గుర్తురాలేదు. అసలు తను ఆ ఇంటికెందుకొచ్చాడో కూడా తెలీటం లేదు.
"అదే...ఎందుకంటే... మామూలుగా—అంటే - జస్ట్— ఫార్మల్‌గా... ఊరికే... అలా...."
"మా నాన్నగారితో నేనూ శీనూ ప్రేమించుకున్న విషయం గురించి ఏదో అన్నారట..." తన చేతి వేళ్ళవంక చూసుకుంటూ అంది జ్యోతి.
గోపాలరావ్‌కి చెమటలు పట్టేస్తున్నాయ్. తను, నాలుగో క్లాస్ చదువుతున్న తొమ్మిదేళ్ళ పిల్లతో మాట్లాడుతున్నట్టు లేదు.




ఓ పాతికేళ్ళ యువతితో కబుర్లు చెపుతున్నట్లుంది.
"అదే... అలా చేయడం తప్పని.... మీ వయసెంత-మీ రెంత-అప్పుడే ప్రేమలూ ప్రేమ లేఖలూనా?" సర్దుకుని అడిగాడు గోపాలరావ్.
జ్యోతి చాలా కేర్‌లెస్‌గా నవ్వింది.
"ప్రేమకు టైమూ, హైటూ, ఏజ్, వైటూ-ఇవేమీ అక్కర్లేదండీ! మనసులు కలిసినయ్. ప్రేమించుకున్నాం! ఇందులో తప్పేమిటి?"
ఆ పిల్ల సూటిగా చూసేసరికి గోపాలరావ్ చూపులు మరల్చుకోవాల్సి వచ్చింది.
"అయితే మా మాట మీకేమీ లెఖ్ఖలేదన్నమాట!" అన్నాడు ఇంకేమనాలో తెలీక.
"అయ్యో ఎందుకులేదండీ! మీరెలా చెప్తే అలా చేస్తాం!" అంది వినయంగా.
"అయితే మీ పెళ్ళి జరగడానికి వీల్లేదు. ముందు చదువు. అది పూర్తయాకే ఇంకో విషయం!"
"చదువనేది ఎప్పుడయినా చదువుకోవచ్చండీ! కానీ ప్రేమ అనేది-నిజం ప్రేమ—మనిషికి ఒకేసారి కలుగుతుంది. అదికాస్తా పోగొట్టుకుంటే ఇంక జీవితమంతా బాధపడాల్సిందే! అయినా మేము పెళ్ళి చేసుకోబోవటంలేదు లెండి! మకంతటి అదృష్టంలేదు..." అందామె దిగులుగా.
గోపాలరావ్ ఆమె మాటలు విని మళ్ళీ ఉలిక్కిపడ్డాడు.
"ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగాడు.
"మాదో పెద్ద విషాదగాథండీ! విధి మాకు ఎదురు తిరిగింది! అంతే! ఇంతకంటే ఇంకేమీ చెప్పలేను..." భారంగా అందామె.
గోపాలరావ్‌కి వొళ్ళు మండిపోయింది ఆ బరువయిన డైలాగ్ వినేసరికి. "డైలాగ్ చాలా బాగా చెప్పావ్ తల్లీ! సినిమాల్లో ప్రయత్నించు అవకాశం రావచ్చు!"
"మీకలాగే హేళనగా ఉంటుందండీ!

కానీ మా హృదయాలు ఎంత ఆక్రోశిస్తున్నాయో మాకే తెలుసు!"

"ఎందుకనో ?"

"ఎందుకేముందండీ! దేవ్వానుకదా! విధి! అంతే! నేను కోరుకునేది ఒక్కటే నండీ! శీనూ, రాధా ఒకటవ్వాలి! అంతే! నాజీవితం ఏమయి పోయినా నాష్టమే!"

గోపాల్రావ్ అదిరిపడ్డాడు.

"శీనూ రాధా ఒకటవ్వాలా? అదేమిటి? ప్రేమించుకున్నది మీ ఇద్దరు కదూ ?"

"అవును! కానీ పరిస్థితులు అలా వచ్చాయ్. శీనూ రాధా ఒకటవక తప్ప దండీ! తప్పదు—ఇంకనన్నేమీ అడక్కండి!" అనేసి కన్నీరు తుడుచుకుంది.

గోపాల్రావ్ కి కొద్దిసేపటి వరకూ జరుగుతుందేమిటో అర్థంకాలేదు. పిచ్చి తనకన్నా పట్టిఉండాలి. లేదా వాళ్ళందరూ పిచ్చి వాళ్ళన్నా అయుండాలి.

జనరేషన్ గాప్—ఇంత పెద్దదా ?

"అంటే మీ ఇద్దరూ కలసి శీనుని ప్రేమించారన్నమాట! అంతేనా ?" అడిగాడు కొద్దిక్షణాల తర్వాత కోలుకుని.

అవునన్నట్టు తలూపిందామె.

"వాడూ మీ ఇద్దరినీ ప్రేమించాడా ?"

"అవును!"

"ఒకడే ఇద్దరినీ ప్రేమించడం ఎక్కడయినా జరుగుతుందా ?"

"ఎందుకు జరగదండీ! మీరు కార్తీకదీపం చూడలేదూ ? ప్రేమాభిషేకం చూళ్ళేదూ ? దేవదాసు చూళ్ళేదూ..."

గోపాల్రావ్ కింక అక్కడ ఉండడం సబబుగా తోచలేదు. లేచి ఆ ఇంటినుంచి బయటపడ్డాడు. రాధ ఇంటికి చేరుకునే సరికి రాధే తలుపు తీసింది.

"రాధ ఎవరు ?" అడిగాతను.

"నేనేనండీ! మీరు శీను బాబాయ్ కదూ ?"

"అవును! నీకెలా తెలుసు ?"

"శీను చూపించాడో సారి!"

"మీ అమ్మా, నాన్నా ఉన్నారా ?"

"లేరండీ! గుడికెళ్ళారు! ఇంకో అరగంటలో వస్తారు! మీరు ఏ పనిమీద వచ్చారో తెలుసుకోవచ్చా ?"

డైరెక్ట్‌గా సబ్జెక్ట్‌లోకి దిగిపోవడం మంచి దనిపించింది గోపాల్రావ్ కి.

"చెప్పమంటావా ?" అన్నాడు ఆపిల్ల వంకచూసి.

"చెప్పండి !"

"మీరు ఇంత చిన్న వయసులో నే ప్రేమలూ పెళ్ళిళ్ళూ అంటూ తప్పుదారి పడుతున్నారు. అవునా, కాదా ?"

"అవునండీ! కానీ ఆరోజు జరిగిన సంఘటనకు తప్పు మాఇద్దరిదీకాదు! పరిస్థితులది. ఆ పరిస్థితుల్లో ఎవరున్నా మాలాగే ప్రవర్తించి ఉండేవాళ్ళు..."

ఆమె ఏం మాట్లాడుతోందో గోపాల్రావ్ కి అర్థం కావడం లేదు.

"నువ్వేం మాట్లాడుతున్నావో నాకేమీ అర్థం కావడంలేదు..." అన్నాడు ఆశ్చర్యంగా.

"అయితే జరిగిందేమీ మీకు తెలీదన్న మాట !"

"ఎలా తెలుస్తుంది! జ్యోతి నడిగే వరకూ ఈ కథలో నీకూ ముఖ్య పాత్ర ఉందన్న విషయమే తెలీదు!"

"నిజానికి జ్యోతికీ, శీనుకీ మధ్య అడ్డు రావాలని నే నెప్పుడూ అనుకోలేదండీ! కేవలం శీనూకి ఓ స్నేహితురాలిగానే మిగిలిపోదామనుకున్నాను. కానీ ఆరోజు— ఆరోజు...." ఇంక చెప్పలేక పోయింది.

"ఏరోజు?" ఆత్రుతగా అడిగాడు గోపాల్రావ్.

"అదేనండీ—నేనూ శీనూ కలిసి అనుకోకుండా మళయాళం సినిమా మాట్నీ చూసి కాలు జారాము! ఆ తర్వాతగానీ, నాకు తెలీలేదు—నేను జ్యోతికి ద్రోహం చేసిన సంగతి! అప్పటినుంచీ నా హృదయం క్షోభించిపోతోంది. నేను ఆమెకు చేసిన అన్యాయానికి...."

గోపాల్రావ్ కింకేమీ వినబడడంలేదు.

జ్యోతి






# హై పవర్ సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకుతుంది...
## అమిత తెల్లగా కనువిందుగా

హై పవర్ సర్ఫ్‌లోని హెచ్చు డిటర్జంట్ శక్తి మురికినీ, జిడ్డు మరకల్నీ మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుసుల్ని కూడా, తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్. ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడటంలో ఆశ్చర్యం ఏముంది గనుక !




ఎక్కువ మంది తల్లులు మరే
ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.

ఆ పిల్ల చెప్పే మాటలు నిజమేనా? ఇంత దారుణమయిన స్థితిలో ఉందా ఈ తరం? హఠాత్తుగా అతనికో ఆలోచన వొచ్చి

"నువు చెప్పేవన్నీ అబద్ధాలు! మళయాళీ సెక్స్ సినిమాలకు చిన్న పిల్లలను ఎవరు రానిస్తారు?"

"గేటు దగ్గరతనికి రూపాయి ఇస్తే చాలండీ! టికెట్టు అతనే తెచ్చిస్తాడు! అలా బోలెడు సినిమాలు చూశాను—"

ఇంకొక్క క్షణం కూడా అక్కడుండాలనిపించలేదతనికి. ఉంటే తనకు పిచ్చెక్కేది ఖాయం. సెకండ్-షో సినిమా కెళ్ళి, అర్ధరాత్రికి ఇల్లు చేరుకుని నిద్రలో మునిగిపోయాడు. వదినకు మొఖం చూపించ బుద్ధి కావడంలేదు. జరిగినదంతా చెప్తే వదినక్కూడా తప్పక పిచ్చి పడుతుంది.

తను చేయగల పని ఒక్కటే. మర్నాడు స్కూలు కెళ్ళి హెడ్మాష్టరుతో జరిగిన సంగతంతా చెప్పి ముగ్గురినీ వేర్వేరు సెక్షన్లలోకి మారిపించాలి! అప్పుడు గాని కొంత ఉపయోగం ఉండదు.

మర్నాడు ఉదయం నిద్రలేవగానే త్వరత్వరగా రడీ అయి, శ్రీను స్కూలువేపు బయల్దేరేడు. స్కూలు బిల్డింగ్ బయట ఉన్న సినిమాబోర్డులు చూస్తూంటే మతిపోయినట్టయింది. ఒకపాతిక బోర్డులున్నాయ్. మొత్తం వాటన్నిటమీదా సెక్స్‌కి సంబంధించిన పోస్టర్లే. ఒకదానిమీద "స్త్రీ పురుష కామరహస్యాలు" అన్న పేరుంది. దానికింద పెద్దపెద్ద అక్షరాలతో ఇంకా వివరాలు కూడా ఇచ్చారు ఆ చిత్ర నిర్మాతలు.

ఆ అక్షరాలకింద నగ్నంగా ఉన్న ఓ పురుషుడు, స్త్రీ బొమ్మలు —

ఆతరువాత ఏదో తెలుగుచిత్రం. జయమాలిని...నవ్వుతోంది. అన్నీ ఇలాంటివే. చాలామంది పిల్లలు అయిదేళ్ళనుంచీ పదేళ్ళ వయసువాళ్ళు—వాటిముందు మూగి — వాటివంకే చూస్తూ—ఏదో మాట్లాడుకుంటున్నారు.

గోపాలరావ్ హెడ్మాష్టరు గదిలోకి చేరుకున్నాడు. బయట ఏదో షాపులో నుంచి తెలుగుసినిమా తాలూకు బూతు పాట పెద్దగా వినబడుతోందక్కడికి.

గోపాలరావ్ — హెడ్మాష్టర్ల సంభాషణల్లో ఆపాట మధ్య మధ్యలో జొరబడి అంతా కలగా పులగంగా తయారయింది.

"నమస్కారమండీ"—అనగానే 'సూదిలో దారం' అన్న పాట పదం జొరబడింది.

"నమస్తే"...సందులో బేరం—అన్నాడు హెడ్మాష్టరు.

"మా అన్నయ్య కొడుకు శ్రీనివాస్—...ఏం బుల్లోడో—ఏం బుల్లోడో-మీ స్కూల్లో సూదిలో దారం — నాలుగో తరగతి బి సెక్షన్‌లో సందులో బేరం — ఉన్నాడు. మీ స్కూల్లో పిల్లలను సరయిన క్రమ శిక్షణలో - ఏం బుల్లోడో—ఏం బుల్లోడో-ఉంచటం లేదని చెప్పడానికి విచారిస్తున్నాను ..." అన్నాడు గోపాలరావ్.

"వ్వాట్ ?" అదిరిపడుతూ అన్నాడు హెడ్మాష్టరు.

"అవును—సూదిలో దారం - నాలుగో క్లాస్ పిల్లలు సందులో బేరం—అష్టరాల్-పట్టుమని పదేళ్ళ వయసులేదు-ఇలాంటి పనులా? ఏం బుల్లోడో—ఏం చిన్నోడో-"

ఇంక లాభంలేదని హెడ్మాష్టరు కిటికీ తలుపులన్నీ మూసేసి వచ్చి కూర్చున్నాడు మళ్ళీ.


"ఎలాంటి పనులు చేస్తున్నారు." అనడిగాడు కుతూహలంగా.

"ఎలాంటి పనులేమిటండీ! ఇంతున్నారో లేదో—ప్రేమించుకోవడం— లవ్ లెటర్స్ రాసుకోవడం—"

"ఓస్ ఇంతేనా! ఇంకేదో కొంపలు మునిగేపని చేశారనుకున్నాను గదండీ! ఈ మాత్రానికి ఇంత రాద్ధాంతం చేస్తారెందుకు? మూడోక్లాస్‌లోనే లవ్ లెటర్లు రాసుకుం








టూంటే దిక్కులేదుగానీ - నాలుగోక్లాస్ గురించి ఆలోచిస్తున్నారా?—"

"ఏమిటీ? మూడోక్లాస్ పిల్లలే లవ్ లెటర్స్ రాసుకుంటున్నారా?" నెత్తికొట్టుకుంటూ అడిగాడు గోపాలరావ్.

"ఇప్పుడేంటండీ! చాలా కాలంనుంచీ జరుగుతోందిది. రెండు మూడు కేసులు రెండోక్లాస్‌లోనే జరిగాయి కూడానూ!"

"దిసీజ్ టూ మచ్!" అన్నాడు గోపాలరావ్.

"కాదు. త్రీమచ్" అన్నాడు హెడ్మాష్టరు.

"అయితే మరి దీని కేందారి?" నిరాశగా అన్నాడు గోపాలరావ్.

"గోదారే-దేశం భావి పౌరుల గతి!"

"మా శీనుగాడు చేసే వెధవ పనులన్నీ చూస్తూ ఊరుకోవాలంటారు!"

"బెస్ట్ థింగేమిటంటే అసలు చూడకుండా ఉండడం! నేను స్కూల్లో ఏంజరిగినా అదేపని చేస్తుంటాను. చూడనట్లు, విననట్లు తప్పించుకుని పరువు కాపాడుకుంటాను. అయినా మీరింతగా అప్సెట్ అవుతున్నారుగా బట్టి-పదండి! ఆ క్లాస్ కెళ్ళి వాళ్ళ క్లాస్ టీచర్‌తో మాట్లాడదాం!" అన్నాడాయన.

ఇద్దరూ క్లాస్‌రూమ్స్ వేపు బయల్దేరారు.

నాలుగో. తరగతి — ఏ సెక్షన్ — క్లాస్ టీచర్ కాబోలు — పాంటూ, షర్టూ వేసుకున్న అమ్మాయి క్లాస బయట నిలబడి ఓ హిప్పీ కుర్రాడితో ఏదో మాట్లాడుతోంది. "చూశారా ! అతను ఆ అమ్మాయి అంటే ఈక్లాస్ - టీచర్ బాయ్‌ఫ్రెండ్ ! ఆపిల్ల ఎదురుగా వీళ్ళిద్దరూ ప్రేమ సంభాషణలు, ప్రేమచూపులు, ప్రేమకథలూనూ! నేనేమయినా కల్పించుకుంటే నా ఉద్యోగం గోవిందా ! ఎందుకంటే ఆపిల్ల మాస్కూలు కమిటీ మెంబరు కూతురు!" అన్నాడు హెడ్మాష్టరు.

"ఐసీ" అన్నాడు గోపాలరావ్ ఇంగ్లీష్‌లో కోపంగా.

ఇద్దరూ ఫోర్త్—బి కి చేరుకున్నారు.

ఆ టీచరుపిల్ల కూడా పాంటూ, బనీనూ వేసుకుని ఉంది. అటువేపు తిరిగి ఏదో పాఠం

చెప్తోండడం వల్ల వాళ్ళెవాకవు గమనించ లేదు.

ఆ పిల్ల బల్లమీద పెద్దగా—ఎర్రగా రాసి ఉన్నాయ్ ఇంగ్లీష్ అక్షరాలు— అవన్నీ కూడబలుక్కుని చదివాడు గోపాల్రావ్.

"లైఫ్ ఈజ్ షార్ట్ — కమాన్ — ఎంజాయ్ —క్విక్"

"మంచి స్లోగన్" అన్నాడతను హెడ్మాష్టరుతో.

"నా ఉద్యోగం" అన్నాడు హెడ్మాష్టరు.

"మీ కమిటీ మెంబరుకి ఎంతమంది కూతుళ్ళు?"

"ఈ అమ్మాయి ఇంకో కమిటీ మెంబర్ కూతురు!"

గోపాల్రావ్ ఆ టీచర్ పిల్ల చెప్తోన్న పాఠం విన్నాడు. మామూలుగానే బయటి సినిమా బూతుపాట మరింత గంభీరంగా ఫ్రెష్‌గా వినబడుతూ పాఠంలో కలిసి పోతోంది. ఏది పాఠమో, ఏది పాటో తెలీడం లేదు.

"ఓయి బాటసారీ! (మొదలెక్కడ— తుదిఎక్కడ)—నీవు పేదవానివలె కనబడు చున్నావు! (ఈ తనువులు కలిసే దెక్కడ— ఎక్కడ—ఎక్కడ) ఈ చెరువులో స్నానం చేసి (మొదలెక్కడ) ఈ బంగారు కడియం (తుదిఎక్కడ) తీసికొనుము (ఈతనువులు కలిసే దెక్కడ, దెక్కడ—ఎక్కడో....)

గోపాల్రావ్‌కి నీరసం వచ్చేసింది. టీచర్ పాఠంకంటే ఆ బూతుపాటే స్పష్టంగా వినబడుతుందక్కడికి. ఈలోగా ఆ టీచర్ హెడ్మాష్టర్‌ని చూసి పాఠం ఆపింది. రెండునిమిషాలు ఆ టీచర్‌తో ఏదో మాట్లాడి మళ్ళీ గోపాల్రావ్ దగ్గరకొచ్చి 'పదండి' అన్నాడు హెడ్మాష్టరు.

ఇద్దరూ మళ్ళీ హెడ్మాష్టరు గది కొచ్చారు.

"ఆమె అంతా చెప్పింది. మీ వాడూ ఆ జ్యోతీ ప్రేమ లేఖలు రాసుకోవడం, ప్రేమించుకోవడం-అంతా స్కూలు ఆవరణలో జరగలేదట—స్కూలు బయట జరిగింది. కనుక బయట జరిగిన వాటికి మేమెలా బాధ్యులవుతాము చెప్పండి! పైగా వాళ్ళేం మరీ చిన్నపిల్లలు కాదు! నాలుగో క్లాస్ చదువుతున్నారు. ఒక్కొక్కళ్ళకీ పదేసి సంవత్సరాలు వయసొస్తోంది! అలాంటివి మరి సహజమే...."

గోపాల్రావ్ మెదడు మొద్దుబారి పోయింది.

లేచి స్కూలు బయటకొచ్చి ఇంటివేపు నడవసాగాడు.

ఇప్పుడు బయట రికార్డ్ మారింది. ఉండుండి గోపాల్రావ్ మెదడులోకి బలవంతంగా జొరబడుతోంది.

"అబ్బ - నిద్దరొస్తోందండీ! - ఏమిటంటే ఏమి చెప్పను"

ఇంట్లోకి వస్తూనే గట్టిగా 'వదినా' అంటూ అరిచాడు గోపాల్రావ్.

"ఏం మగాడా! ఏం సాధించావ్?" నవ్వుతూ ఎదురొచ్చింది కౌసల్య.

"భలేదానివే వదినా నువ్వు! ఏదో కొంపలు మునిగిపోయినట్టు చెప్పావా విషయం. అందులో అసలు తప్పేముందనీ? శీనుగాడూ, జ్యోతీ ప్రేమించుకున్నారు. పెళ్ళి చేసుకుందామనుకున్నారు. కానీ పాపం వాళ్ళకా అదృష్టం లేదట! జ్యోతి చెప్పింది! ఎందుకో తెలుసా? అనుకోని పరిస్థితుల్లో—ఓ మళయాళీ సినిమా చూసి— పాపం ఆ శీనుగాడు-ఈ సమస్యతో ఎంత నలిగిపోతున్నాడో-తల్చుకుంటే....అయినా ఇలాంటివి రెండో క్లాసు నుంచే జరుగుతున్నాయనీ కనుక మనమేం దిగులు పడనక్కర్లేదని హెడ్మాష్టరు చెప్పాడ్లే— నువ్వేం భయపడకొదినా! హెడ్మాష్టర్ ఈజ్ గ్రేట్-నాక్కొంచెం కాఫీ ఇవ్వు తలనొప్పిగా ఉంది...." అనేసి కుర్చీలో కూలబడి పాట పాడసాగాడు గోపాల్రావ్.

"లే....లే... లే.... లేలేలే నారాజా!" ■



